# ముఖ్యమంత్రి చేతుల మీదుగా పేదవారి సొంతింటి కల నెరవేరనుంది

**గిరిజన ప్రాంతమైన బెండలపాడు చారిత్రక ఘట్టం.**

**పండుగ వాతావరణంలో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాలు.**

**రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి.**



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే ఆగస్టు 2: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం బెండలపాడు గ్రామంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా పేదవారి సొంతింటి కల నెరవేరబోతుందని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మంగళవారం బెడాలపాడు గ్రామంలో జరగబోయే ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాల ఏర్పాట్లను గృహనిర్మాణ శాఖ ఎండి వి. పి. గౌతమ్, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, అశ్వరావుపేట శాసన సభ్యులు జారే ఆదినారాయణ, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్యతో కలిసి మంత్రి పరిశీలించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, మారుమూల గిరిజన ప్రాంతమైన బెండలపాడు గ్రామానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రావడం ఒక చారిత్రక ఘట్టం. ఇది గ్రామ ప్రజలకు సంతోషకరమైన గుర్తుండిపోయే రోజు అవుతుంది. ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం కావడానికి జిల్లా యంత్రాంగంలోని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో, బాధ్యతాయుతంగా పనిచేయాలి అని సూచించారు.

మంత్రి అధికారులు గృహప్రవేశ వేడుకలను పండుగ వాతావరణంలో, అంగరంగ వైభవంగా నిర్వహించాలన్నారు. సభా ప్రాంగణాన్ని పరిశీలించిన అనంతరం, గ్రామాన్ని అందంగా తీర్చిదిద్దడంలో ఎలాంటి లోటు లేకుండా పనులు పూర్తి చేయాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలపై మాట్లాడుతూ మంత్రి తెలిపారు, మా ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి గృహనిర్మాణ శాఖను బలోపేతం చేస్తూ, పేదవారికి న్యాయం జరిగేలా పారదర్శక విధానంలో ఇళ్లను మంజూరు చేస్తున్నాం. లబ్ధిదారుల ఎంపిక నుండి వారి ఖాతాల్లో నిధుల జమ వరకు మొత్తం ప్రక్రియలో పారదర్శకతకు ప్రాధాన్యం ఇస్తున్నాం. ఎక్కడైనా అవకతవకలు జరిగినా వాటిని వెంటనే గుర్తించి, సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటున్నాం. ఇప్పటివరకు కొందరిని సస్పెండ్ చేయడం, కేసులను ఏసీబీకి అప్పగించడం కూడా జరిగింది అని అన్నారు.

ఇందిరమ్మ ప్రభుత్వానికి ఓటు వేసిన వారికే కాకుండా, రాజకీయాలు, కులం, మతం అనే తేడా లేకుండా ప్రతి పేదవానికి సొంతింటి కల నెరవేరేలా చర్యలు తీసుకుంటున్నాం. ఈ పథకం వల్ల జిల్లాలోనే సుమారు 21,500 కుటుంబాల లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యమంత్రి గృహప్రవేశాల సందర్భంగా లబ్ధిదారులను ప్రత్యక్షంగా ఉద్దేశించి మాట్లాడి, వారి సంతోషంలో పాలుపంచుకుంటారు అని మంత్రి పేర్కొన్నారు. గత ప్రభుత్వం గృహనిర్మాణ శాఖను నిర్వీర్యం చేసి, పేదవారి కలలను దెబ్బతీసింది. కానీ మా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గృహనిర్మాణ శాఖను తిరిగి బలోపేతం చేసి, లక్షలాది పేదలకు గృహాల కలను నిజం చేసేందుకు కృషి చేస్తున్నాం" అన్నారు. ఈ మహత్తర గృహప్రవేశ కార్యక్రమానికి జిల్లా మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు, ఇంచార్జ్ మంత్రి వాకాటి శ్రీహరి, ఇతర సహచర మంత్రులు, శాసనసభ్యులు పాల్గొంటారని మంత్రి తెలిపారు. ఈ పరిశీలనలో టీజీ ఐడిసి చైర్మన్ మువ్వ విజయ్ బాబు,ట్రైనీ కలెక్టర్ సౌరబ్ శర్మ, జడ్పీ సీఈఓ నాగలక్ష్మి, కొత్తగూడెం ఆర్డీవో మధు జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి అక్రమ రవాణా కేసులో ముగ్గురికి జైలు శిక్ష జరిమానా

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే ఆగస్టు 2 : గంజాయి అక్రమ రవాణా కేసులో ముగ్గురికి జైలు శిక్ష జరిమానా విధిస్తూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి ( ఎన్డీపీఎస్ స్పెషల్ జడ్జి) ఎస్. సరిత మంగళ వారం తీర్పు చెప్పారు. కేసు వివరాలు ఇలా 2022విమార్చి 8 న పాల్వంచ ఎక్సైజ్ డిపార్ట్మెంట్ పరిధిలో హైదరాబాద్ ఎస్టిఎఫ్ స్క్వాడ్ ఎస్.కె లతీఫ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎక్సైజ్ సీఐ ఎస్హెచ్వో పాల్వంచ అప్పటి ఆర్ గుర్నాథ్ కలిసి తనిఖీ చేస్తుండగ పాల్వంచకు చెందిన భూక్యమహేష్, చలపూరి శివకృష్ణ, చెన్ను మహేంద్ర లు కలిసి హీరో హెచ్ ఎఫ్ డీలక్స్ బైక్ టి ఎస్ 28 జి 27175 17 కిలోల 150 గ్రాముల పొడి గంజాయి ప్యాకెట్లు అక్రమంగా తీసుకెళ్ళు చుండగా పాల్వంచ మండలం రంగాపురం ఆటో స్టాండ్ వద్ద రికవరీ చేసి పాల్వంచ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఆర్. గుర్నాథ్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు అనంతరం కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేశారు .కోర్టులో ముగ్గురు సాక్షులను విచారించారు. వాదోపవాదాలు విన్న అనంతరం పై ముగ్గురికి 5 సంవత్సరం ల కఠిన కారాగార శిక్ష, మరియు రూ .20000/- అందరికీ జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ ను పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి.వి.డి. లక్ష్మి నిర్వహించారు . ఎక్సైజ్ ఎస్. హెచ్. ఓ. ఏం .ప్రసాద్, కోర్టు నోడల్ ఆఫీసర్ ఆర్ ప్రభాకర్, లైజాన్ ఆఫీసర్ మహమ్మద్ అబ్దుల్ ఘని (కోర్టు డ్యూటీ ఆఫీసర్) ప్రొహిబిషన్ ఎక్సైజ్ పిసి రామకృష్ణ లు సహకరించారు

## నిషేధిత పొగాకు ప్యాకెట్లు పట్టివేత




భీమదేవరపల్లి, సెప్టెంబర్ 2, (వాయిస్ టుడే ప్రతినిది) : నిషేధిత పొగాకు ప్యాకెట్లను అక్రమంగా తరలిస్తున్న వ్యక్తిని మంగళవారం నాడు ముల్కనూర్ పోలీసులు పట్టుకున్నారు. ముల్కనూర్ ఎస్సై రాజు తెలిపిన వివరాల మేరకు మండలంలోని భీమదేవరపల్లి క్రాస్ రోడ్ వద్ద ఓ వ్యక్తి చేతిలో బ్యాగు పట్టుకొని అనుమానాస్పదంగా కనిపించడంతో ఆ వ్యక్తి దగ్గరికి వెళ్లి బ్యాగ్ తనిఖీ చేయగా సుమారుగా 7500 విలువగల నిషేధిత పొగాకు పొట్లాలు లభ్యమయ్యాయి. నిందితుని వెంటనే పోలీస్ స్టేషన్ కి తరలించి నిందితుని వివరాలు అడుగగా కరీంనగర్ జిల్లా చొప్పదండి మండలం గుమలాపూర్ గ్రామానికి చెందిన రాయవేణి మల్లయ్య గా గుర్తించారు. నిందితునిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మండలంలో నిషేధిత పొగాకు ఉత్పత్తులు విక్రయించిన, సరఫరా చేసిన చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఎస్సై రాజు తెలిపారు.



## వినాయక మండపాలను దర్శించుకున్న జడ్పిటిసి ఆశావాహ అభ్యర్థి తాళ్లపల్లి మనోజ్ గౌడ్

సుల్తానాబాద్ పెద్దపల్లి జిల్లా సెప్టెంబర్-02 వాయిస్ టుడే: సుల్తానాబాద్ మండలం లోని చిన్నకల్వల,కాట్నపల్లి కనుకుల, తోగ్గరాయి, రామునిపల్లి , పూసాల గ్రామాల్లో పలు వినాయక మండపాలు దర్శించుకున్న బి ఆర్ ఎస్ జెడ్పిటిసి బిసి ఆశావహ అభ్యర్థి తాళ్ళపల్లి మనోజ్ గౌడ్ వారి వెంట పిఏసిఎస్ చైర్మన్ జూపల్లి సందీప్ రావు, మాజీ ఎంపీపీ పాల రామారావు,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర శ్రీనివాస్, పిఏ సి స్ చైర్మన్ గడ్డం మహిపాల్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సూర శ్యామ్, మాజీ ఎంపిటిసి మైలారం నారాయణ, మాజీ ఎంపీటీ సంపత్,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పకీర్ యాదవ్, మొల్గురి అంజయ్య గౌడ్ ఎస్సీ సెల్ అధ్యక్షులు క్యాదసీ చంద్ర మౌళి , మాజీ సర్పంచ్ కొయ్యడ అరుణ్,కల్వల నారాయణ,ఎరుకొండ రమేష్, తిరుపతి ,బండి మల్లికార్జున,గుర్రం శ్రీను ,రాజు, అన్ని గ్రామాల బి ఆర్ ఎస్ నాయకులు, యువత తదితరులు పాల్గొన్నారు.

## పవనసుత యూత్ ఆధ్వర్యంలో మహా అన్నదానం

శాయంపేట (వాయిస్ టుడే): మండలం లోని మైలారం గ్రామంలో పవనసుత యువజన సంఘము ఆధ్వర్యంలో వినాయక పూజ మహోత్సవం నిర్వహించి,ఘనంగా మహా అన్న దాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. గ్రామ ప్రజలు విశేషంగా తరలివచ్చి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘ సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.



## అన్ని దానాలలోకెల్లా అన్నదానం గొప్పది

**లయన్స్ క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ జూపల్లి తిరుమల్ రావు**



సుల్తానాబాద్ పెద్దపల్లి జిల్లా సెప్టెంబర్-2 వాయిస్ టుడే : అన్ని దానాలలోకెల్లా అన్నదానం గొప్పది అని లయన్స్ క్లబ్ ఆఫ్ సుల్తానాబాద్ అధ్యక్షుడు డాక్టర్ జూపల్లి తిరుమల్ రావు అన్నారు. గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సుల్తానాబాద్ పట్టణంలోని గణేష్ నగర్ లో గణేష్ మండపం వద్ద నిత్య అన్నదానం నిర్వహిస్తున్నారు. మంగళవారం సుల్తానాబాద్ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ జూపల్లి త్రివేణి తిరుమల్ రావు దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దాదాపు ఐదు వందల మంది భక్తులకు అన్న ప్రసాద వితరణ నిర్వహించినారు. అనంతరం ఉత్సవ కమిటీ నిర్వాహకులు జూపల్లి దంపతులను ఘనంగా సన్మానించారు. ఇట్టి కార్యక్రమం లో లయన్స్ క్లబ్ ప్రతినిధులు వలస నీలయ్య, జూలూరి అశోక్, దీకొండ భూమేష్ కుమార్,ఏరవెల్లి సుధీర్ రావు, తమ్మనవేణి సతీష్, కట్ల సంపత్,కోడూరి వెంకటేశం,పూసల రామకృష్ణ ,పిట్టల వెంకన్న, ఆడెపు పాండురంగ, రాయిల్ల నవీన్, తాటిపల్లి రాజు మరియు ఉత్సవ సభ్యులు పురం హరికిషన్, బొల్లం అశోక్, పుసాల కృష్ణచారి, గుర్రాల శంకరయ్య, కోడూరి సతీష్, పడాల శ్రీరాములు, రెడ్డి సమ్మయ్య, మెరుగు సంపత్,అనంతుల యాదగిరి, మురళి, శ్రీనివాస్,సత్యం, బాపురావు, మెరుగు రవి తదితరులు పాల్గొన్నారు..

## సుల్తానాబాద్ తహసిల్దార్ కార్యాలయం ఆకస్మికంగా తనిఖీ

**భూ భారతి దరఖాస్తుల పరిష్కారం త్వరితగతిన పూర్తి చేయాలి**

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**



సుల్తానాబాద్, పెద్దపెల్లి జిల్లా సెప్టెంబర్-02 వాయిస్ టుడే: భూ భారతి నుంచి వచ్చిన భూ సమస్యల దరఖాస్తుల పరిష్కారం త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షఅన్నారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సుల్తానాబాద్ తహసిల్దార్ కార్యాలయం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, సాధా బైనామా దరఖాస్తుల పరిష్కారానికి హైకోర్టు అనుమతి ఇచ్చిన నేపథ్యంలో ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హత ఉన్న దరఖాస్తులను సిద్ధం చేసి పెట్టుకొవాలని , ప్రభుత్వం నుంచి మార్గదర్శకాలు రాగానే పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. భూ భారతి పోర్టల్ కింద భూ సమస్యల పరిష్కారం కోసం వచ్చిన వివిధ రకాల దరఖాస్తులు త్వరితగతిన పరిష్కారం చేయాలని, అసైన్మెంట్ భూములకు పట్టాల కోసం వచ్చిన దరఖాస్తులలో అర్హుల జాబితా సిద్ధం చేయాలని అన్నారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట తహసిల్దార్ బషీరుద్దీన్, సంబంధిత అధికారులు పాల్గోన్నారు.

## నిమజ్జనం శాంతియుతంగా జరుపుకోవాలి



సుల్తానాబాద్, పెద్దపల్లి జిల్లా సెప్టెంబర్-02 వాయిస్ టుడే : సుల్తానాబాద్ మున్సిపల్ పట్టణంలోని గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా పెద్ద చెరువు వద్ద నిమజ్జనం ఏర్పాట్లను స్థానిక తహసిల్దార్ బషీరుద్దీన్, సిఐ సుబ్బారెడ్డి, ఎస్సై శ్రావణ్ కుమార్ లతో కలిసి మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్ పరిశీలించారు ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నిమజ్జనానికి వచ్చే భక్తులకు ఎటువంటి లోటుపాట్లు లేకుండా తగు చర్యలు చేపట్టామని, పట్టణ ప్రజలు ప్రతి ఒక్కరు శాంతియుతంగా నిమజ్జనం ఉత్సవాల్లో పాల్గొని విజయవంతం చేయాలని, అదేవిధంగా పెద్ద చెరువు ఇరువైపులా భారీ కేడ్లు ఏర్పాటు చేసి వాహన దారులకు ఇబ్బంది కలగకుండా వుండేందుకు చర్యలు చేపట్టామని, నిమజ్జనానికి భక్తులు, పట్టణ ప్రజలు సహకరించాలని, తెలియజేశారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ తో పాటు తాహాసిల్దార్ బషీరోద్దీన్, సీఐ సుబ్బారెడ్డి , ఎస్సై శ్రావణ్ కుమార్, ఎస్సై అశోక్ రెడ్డి, ఏఈ రాజ్ కుమార్, సెక్షన్ ఆఫీసర్ రాజు మున్సిపల్ సిబ్బంది శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు..



## అర్హులందరికీ డబల్ బెడ్ రూమ్ ఇండ్లు : మంత్రి వివేక్

రామకృష్ణాపూర్ సెప్టెంబర్ 2 (వాయిస్ టుడే): అర్హులైన నిరుపేదలకు రెండు పడక గదుల ఇండ్లను అందించడం జరుగుతుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. మంగళవారం రామకృష్ణాపూర్ పట్టణంలోని ఆర్కే సి ఓ ఆర్ క్లబ్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య, అధికారులతో కలిసి హాజరై లబ్ధిదారులకు రెండు పడక గదుల ఇండ్ల పట్టాలను అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ అర్హులైన నిరుపేదలకు రెండు పడక గదుల ఇండ్ల పట్టాలు అందజేయడం జరిగిందని తెలిపారు. ప్రజా సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. గత 10 సంవత్సరాలుగా అర్హులకు అందని రేషన్ కార్డులను ప్రభుత్వం అందించిందని, 500 రూపాయలకు రాయితీ సిలిండర్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, చౌక ధరల దుకాణాల ద్వారా రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు తోడ్పాటు అందించడం జరుగుతుందని తెలిపారు. రైతు సంక్షేమంలో భాగంగా రైతు భరోసా పథకంలో 20వేల కోట్ల రూపాయలు రైతుల ఖాతాలలో జమ చేసి పంట సాగుకు ముందే పెట్టుబడి సాయం అందించడం జరిగిందని తెలిపారు. వ్యవసాయ సాగుకు అవసరమైన యూరియా జిల్లాలో అందుబాటులో ఉందని, సాగు దశకు అనుగుణంగా రైతులకు పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఫర్టిలైజర్ డీలర్లు రైతులకు కార్యచరణ ప్రకారం యూరియా, ఇతర ఎరువులను అందించాలని, రైతులకు విక్రయించిన వాటికి సంబంధించి రసీదులు జారీ చేయడంతో పాటు రికార్డులు సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. జిల్లాలో ఇటీవల అక్రమ రవాణా జరుగుతున్న వాహనాన్ని పట్టుకొని కేసులు నమోదు చేయడం జరిగిందని, ఫర్టిలైజర్ డీలర్లు నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. రైతులు, సాగు చేస్తున్న భూమి వివరాలు, ఆధార్ అనుసంధానం ప్రకారం అధిక మొత్తంలో యూరియా, ఇతర ఎరువుల కొనుగోలు చేసినట్లయితే వివరాలపై ప్రత్యేక నిఘా ఉంచడం జరిగిందని తెలిపారు. రెండు పడక గదల ఇండ్లను అర్హులకు మాత్రమే అందిస్తామని, ఉద్యోగులు, ఇండ్లు కలిగిన వారు, అనర్హులకు కేటాయించడం జరుగదని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు రాని అర్హులైన వారు ఆందోళన చెందవలసిన అవసరం లేదని, అర్హులైన ప్రతి ఒక్కరికి అందించడం జరుగుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు నిబంధనల ప్రకారం 600 చదరపు అడుగుల విస్తీర్ణంలో మాత్రమే ఇల్లు నిర్మించుకోవాలని, బిల్లులు మంజూరు చేసేందుకు సులభతరం అవుతుందని తెలిపారు. జిల్లాలో ఇప్పటి వరకు 3 వేల ఇందిరమ్మ ఇండ్లకు 1 లక్ష రూపాయలు అందించడం జరిగిందని తెలిపారు. అనంతరం 230 మంది లబ్ధిదారులకు రెండు పడక గదుల ఇండ్ల పట్టాలు పంపిణీ చేశారు. ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా భీమారం మండల కేంద్రానికి చెందిన తగరపు కావ్య కు మంజూరు చేసిన 10 లక్షల రూపాయల విలువ గల సంచార చేపల విక్రయ వాహనం ప్రారంభించారు. ఇందులో 6 లక్షల రూపాయలు ప్రభుత్వం రాయితీ అందించగా జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో 4 లక్షల రూపాయల స్వయం సహాయక సంఘాల రుణ సదుపాయం కల్పించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.




## మహాలక్ష్మి గణపతి హెూమం ఒక పవిత్రమైనది

**అర్చకులు శ్రీపాద శాస్త్రి**

**గంగపుత్ర గణేష్ యూత్ ఆధ్వర్యంలో**

నాగార్జునసాగర్ సెప్టెంబర్ 2 వాయిస్ టుడే ప్రతినిధి: గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గణనాధుని అనుగ్రహం భక్తులందరిపై ఉండాలని వారి జీవితాలలో సుఖ సంతోషాలు నింపాలని గంగపుత్ర గణేష్ మండపం వద్ద మహా లక్ష్మి గణపతి హెూమం,ఇక వివరాలు లోకి వెళితే నాగార్జునసాగర్ పైలాన్ బ్యాంకు కాలనీలో గంగపుత్ర గణేష్ 20వ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా సకల పాపాలు తొలగించే గణనాధునికి ఘనమైన పూజలు ఆ గణపతి ఆశీస్సులు భక్తులందరిపై ఉండాలని కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో మహా లక్ష్మి గణపతి హెూమం ఏర్పాటు చేశారు,ఈ హెూమాన్ని అర్చకులు ఉప్పల శ్రీపాద శాస్త్రి వేద మంత్రాల తో హెూమాన్ని నిర్వహించారు,ఈ సందర్భంగా భక్తులు,కమిటీ సభ్యులు భక్తి శ్రద్ధలతో మహా లక్ష్మి గణపతి హెూమంలో పాల్గొన్నారు,ఈ సందర్భంగా మహా లక్ష్మి గణపతి హెూమం ప్రత్యేకత గురించి అర్చకులు శ్రీపాద శాస్త్రి మాట్లాడుతూ మహాలక్ష్మి గణపతి హెూమం ఒక పవిత్రమైనది,మహాలక్ష్మి గణపతి అనుగ్రహంతో భక్తులు జీవితంలో ఎదురైన అడ్డంకులను తొలగిస్తూ సంపద మరియు శ్రేయస్సును పొందడంలో ఎంతగానో తోడ్పడుతుంది,ఏ కార్యాన్ని ప్రారంభించినా మొదట గణపతిని పూజిస్తాం ఆయన పూజ వల్ల కార్యాలు నిర్విఘ్నంగా పూర్తవుతాయి. మహాలక్ష్మి దేవి అనుగ్రహంతో సంపద, ఐశ్వర్యం,అదృష్టానికి శ్రీ మహా లక్ష్మీదేవిని అధిదేవత గా పూజిస్తాం ఆమె అనుగ్రహం వల్ల ఆర్థిక ఇబ్బందులు తొలగిపోతాయి. ఈ రెండు శక్తులను కలిపి పూజించడం వల్ల, కేవలం అడ్డంకులు తొలగడమే కాకుండా, జీవితంలో సంపద సుఖ సంతోషాలు కలుగుతాయి,అని భక్తులకు వెల్లడించారు, అనంతరం కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఆ గణనాథుని అనుగ్రహం స్వామివారిని పూజించిన భక్తులందరిపై ఉండాలని గణపయ్యని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామన్నారు,అలాగే శ్రీ లక్ష్మీ గణపతి హెూమంలో పాల్గొన్న భక్తులకు, ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.మహాలక్ష్మి గణపతి హెూమంలో గణేష్ యూత్ కమిటీ సభ్యులు భక్తులు,అధిక సంఖ్యలో పాల్గొన్నారు,